నేడు ఓసీపీ-1 జూబ్లీ ఉత్సవాలు

ఓసీపీ-1 ప్రాజెక్టు

- సింగరేణిలో 50 వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక ప్రాజెక్టు
- వేడుకలకు హాజరు కానున్న మంత్రి, సీఅండ్ఎండీ

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 26: నూరేళ్లకు పైగా చరిత్ర గలిగిన సింగరేణిలో ఓసీపీ-1 ప్రాజెక్టు మరో కీర్తి కిరీటాన్ని చాటుకొనుంది. సంస్థలోనే మొట్టమొదటి ఓసీపీగా పేరుగాంచిన ఓసీపీ-1 నేటితో 50ఏళ్లు పూర్తి చేసుకొంది. దీంతో అధికారులు ప్రాజెక్టులో భారీ ఎత్తున వేడుకలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఆదివారం ఓసీపీ-1 ప్రాజెక్టు ఆవరణలో నిర్వహించనున్న ఉత్సవాలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఅండ్ఎండీ ఎన్ బలరాంతో పాటు పారిశ్రామిక ప్రాంత ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారు. 1974లో అప్పటి సీఎం జలగం వెంగళరావు ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. సంస్థలో ప్రస్తుతం 1040మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. అత్యంత ఆధునాతన భారీ యంత్రాలు ప్రాజెక్టులో పని చేస్తున్నాయి. 930 హెక్టార్ల భూమి లో విస్తరించిన ఈ ప్రాజెక్టు ప్రారంభించిన నాటి నుంచి 67.60మిలియన్ టన్నుల బొగ్గు, 3534 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీని ఉత్పత్తి చేసి అనేక అవార్డులు, రికార్డులు సాధించి గుర్తింపు తెచ్చుకుంది. 5స్టార్ రేటింగ్ అవార్డును ఈ నెల 21న సంస్థ సీఅండ్ఎండీ అందుకున్నారు. ప్రాజెక్టు ప్రారంభించిప్పటి నుంచి ఎన్నో ఒడిదొడుకులు తట్టుకొని 50 ఏళ్లుగా నిర్విరామంగా ఉత్పత్తి తీస్తూ రికార్డులు సాధించడంలో ప్రాజెక్టులో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి పాత్ర ఉందని పీవో రాధాకృష్ణ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో ఉద్యోగులంతా సమష్టిగా పని చేసి మరిన్ని రికార్డులు సాధించేలా రక్షణతో కూడిన ఉత్పత్తి చేసే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు.

రెండు రోజుల్లో రుడా ప్రకటన

- రామగుండంకు మరో హైడల్ ప్రాజెక్టు
- ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్
- నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

గోదావరిఖని/కోల్‌సిటీ, అక్టోబర్ 26: రామగుండం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) ప్రకటన రెండు రోజుల్లో రాబోతుందని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. నగరంలోని 11వ డివిజన్‌లో రూ.1.43 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పట్టణ ఆరోగ్య ప్రాథమిక కేంద్రం(యూపీహెచ్‌సీ)భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. రామగుండంకు మరో హైడల్ ప్రాజెక్టు రాబోతుందన్నారు. అనంతరం 26వ డివిజన్‌లో వరద నీటి కాలువ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమాల్లో రామగుండం కమిషనర్ (ఎఫ్ఏసీ) అరుణశ్రీ, కార్పొరేటర్లు పెద్దెల్లి తేజస్వి ప్రకాశ్, మహంకాళి స్వామి, ముస్తఫా, దొంత శ్రీనివాస్, మంచికట్ల దయాకర్, బొంతల రాజేశ్, మహంకాళి స్వామి, రాజ్ కుమార్, నాయకులు అడ్డాల రామస్వామి, డీఎంహెచ్‌వో ప్రమోద్‌కుమార్, బల్దియా ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్ పాల్గొన్నారు.

వ్యాపారులను కలిసి ఎమ్మెల్యే

పట్టణంలోని లక్ష్మీనగర్ వ్యాపార సముదాయాల్లోని వ్యాపారులను ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి వారితో కాసేపు ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తామని, వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

ఎన్టీపీసీ భూనిర్వాసితులకు బీఆర్ఎస్ మద్దతు

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, అక్టోబర్ 26: ఎన్టీపీసీ భూ నిర్వాసితులు సోమవారం చేపట్టనున్న వంటవార్పు కార్యక్రమానికి బీఆర్ఎస్ తరపున మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ శనివారం మద్దతు ప్రకటించారు. భూములను త్యాగం చేసిన నిర్వాసితులకు నవరత్న ఎన్టీపీసీ కంపెనీ ఏ మాత్రం న్యాయం చేయడం లేదని పేర్కొన్నారు. నిర్వాసితుల నివాస గ్రామాల్లో కనీస వసతులు కల్పించడం లేదన్నారు. నిర్వాసితులకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇక్కడ రామగుండం డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్‌రావు, కార్పొరేటర్ శ్రీనివాస్, నాయకులు శంకర్, దాసరి ఆనంద్ ఉన్నారు.

నాగులపల్లి పల్లె ప్రకృతి వనంలో కట్టేసిన పశువులు

ప్రకృతి వనమే.. పశువుల కొట్టం..!

జూలపల్లి, అక్టోబర్ 26 : నాగులపల్లిలోని 'పల్లె ప్రకృతి వనం' పశువుల కొట్టంలా మారుతున్నది. పర్యావరణ పరిరక్షణ కోసం పల్లెలు పచ్చదనంతో కళకళలాడాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం సంకల్పించింది. ఈ క్రమంలో ఈజీఎస్ ద్వారా గ్రామానికో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దింది. ఇక్కడ ఎకరం విస్తీర్ణంలో పూలు, పండ్లు, నీడనిచ్చే మొక్కలు నాటి సంరక్షించారు. ప్రస్తుత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనం నిర్వహణను మరిచింది. మొక్కలు, చెట్లను కాపాడుకోడానికి కనీసం రక్షణ చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అందులో కొంతమంది తమ పశువులను కట్టేసి కొట్టంలా మార్చారు. పశువులు విచ్చలవిడిగా తిరుగుతుండడంతో ప్రకృతి వనం కళ తప్పుతున్నది. పల్లె ప్రకృతి వనం ఉనికి కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

ముల్కలపల్లిలో ఎయిడ్స్‌పై అవగాహన

కమాన్‌పూర్, అక్టోబర్ 26: జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధి ముల్కలపల్లిలో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు గోదావరిఖని ప్రభుత్వ దవాఖాన ఐసీటీసీ ఆధ్వర్యంలో గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద శనివారం ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. హెచ్ఐవీ ఏ విధంగా వ్యాపిస్తుంది, దాని నివారణ మార్గాలను ఐసీటీసీ కౌన్సిలర్ కట్కూరి శంకర్ వివరించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ రవి సింగ్, పీహెచ్‌సీ వైద్యాధికారి స్వాతి, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ డా.సింధూజలు మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా ఏయిడ్స్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ స్వప్న, రాణి, ఆశ రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

సిమెంటు రోడ్డు నిర్మాణానికి నాసిరకం ఇసుక

- సోషల్‌మీడియాలో యువకుడి పోస్ట్ వైరల్
- పనులు నిలిపివేయించిన ఎంపీడీవో

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి వాడుతున్న నాసిరకం ఇసుక

పాలకుర్తి, అక్టోబర్26: బసంత్‌నగర్ నుంచి ఈసాలతక్కళ్లపల్లి గ్రామం వరకు రూ.1.60 కోట్లతో చేపట్టిన సిమెంట్ రోడ్డు పనుల్లో నాసికరకం ఇసుక వాడుతున్నారని స్థానిక యువకులు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. ఇవి వైరల్ కావడంతో ఎంపీడీవో శశికళ శనివారం రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేయించారు. కాంట్రాక్టర్ అక్కడక్కడ స్థానిక ఒర్రెల్లోంచి నాసిరకం ఇసుక తెప్పించి సిమెంట్ రోడ్డు నిర్మాణానికి వాడుతుండడాన్ని గమనించిన ఈసాలతక్కళ్లపల్లి యువకుడు పొన్నం సతీశ్ గౌడ్, సోషల్‌మీడియాలో వైరల్ చేశాడు. స్పందించిన ఎంపీడీవో రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేయించారు. ప్రభుత్వ అనుమతితో వచ్చే నాణ్యమైన ఇసుక వాడాలని కాంట్రాక్టర్‌ను హెచ్చరించాడు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతప్రమాణాలు పాటించాలని కోరారు.

అరుణాచలం దేవస్థానానికి ప్రత్యేక బస్సు

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 26: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని గోదావరిఖని నుంచి తమిళనాడులోని అరుణాచలం దేవస్థానానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సర్వీసును ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం తెలిపారు. నవంబర్ 13న సాయంత్రం 3గంటలకు గోదావరిఖనిలో బయలుదేరి కరీంనగర్ మీదుగా అరుణాచల పుణ్యక్షేత్రానికి 14వ తేది రాత్రి 8గంటలకు చేరుకుంటుందన్నారు. ఈ బస్సు ప్రయాణంలో భక్తులకు కాణిపాక వరసిద్ధి వినాయక దేవస్థానం, శ్రీ మహాలక్ష్మీ ఆలయ దర్శనానికి అవకాశం ఉందన్నారు. అనంతరం ఈ బస్సు 15న సాయంత్రం 5గంటలకు తిరిగి బయలుదేరుతుందని పేర్కొన్నారు. తిరుగు ప్రయాణంలో జోగులాంబ దేవస్థానం, అలంపూర్-గద్వాల మీదుగా 16న సాయంత్రం 6గంటలకు గోదావరిఖనికి చేరుకుంటుందని వివరించారు. బస్సు చార్జీలు పెద్దలకు గోదావరిఖని నుంచి రూ. 4,850, పిల్లలకు 4,100, కరీంనగర్ నుంచి పెద్దలకు రూ.4,500, పిల్లలకు రూ. 3,800 చొప్పున నిర్ణయించినట్లు డీఎం తెలిపారు. ఆన్‌లైన్‌లో సర్వీస్ నెంబర్ 69999ను ఎంపిక చేసుకోని ముం దస్తుగా రిజర్వేషన్ కల్పించినట్లు పేర్కొన్నారు.

సీఎస్సార్ పనులు చేపట్టాలని ప్లాంట్‌హెడ్‌కు వినతి

పాలకుర్తి, అక్టోబర్26: కేశోరాం సిమెంట్ కర్మాగారం ప్రభావిత గ్రామాల్లో సీఎస్సార్ పనులు చేపట్టాలని పర్మినెంట్ యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ శనివారం ప్లాంట్ హెడ్ శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. గత కొంతకాలంగా కర్మాగారం ప్రభావిత గ్రామాల్లో సిఎస్‌ఆర్ కార్యక్రమాలు చేపట్టడం లేదని, యాజమాన్యం గుర్తించి తమ గ్రామాల్లో సిఎస్ఆర్ కార్యక్రమాలు త్వరతగతిన చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో నాయకలు తుంగనర్సయ్య, బొంపెల్లిసత్తయ్య, సంకళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి మహిళా కూలీలకు గాయాలు

గోదావరిఖని/అంతర్గాం,అక్టోబర్ 26: అంతర్గాం మండలంలో శనివారం ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో ఆరుగురు మహిళా రైతు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. ట్రాక్టర్‌లో వ్యవసాయ పనులకు వెళ్తున్న కూలీలు చిలుక లక్ష్మి, కొమురక్క, చిలుక సరిత, పబ్బ ఉమ, చిలుక రాజమణి, చిలుక శంకరమ్మకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ స్పందించి గోదావరిఖనిలోని ప్రైవేట్ దవాఖానకు తరలించి వైద్యం చేయిస్తున్నారు. క్షతగాత్రులను దవాఖానలో పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

టీజీవో జిల్లా కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

ప్రమాణ స్వీకారం చేస్తున్న టీజీవో సంఘం జిల్లా కార్యవర్గం

- టీజీవోఏ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్

పెద్దపల్లి, అక్టోబర్26: తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం(టీజీవో) జిల్లా కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్ ప్రకటించారు. జిల్లా కేంద్రంలోని ఐఎంఏ మీటింగ్ హాల్‌లో శనివారం జిల్లా కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా శ్రీరామ్ రెడ్డి, సహాయ అధికారిగా రామారావులు వ్యవహరించారు. ఒక్కో పోస్టుకు ఒక్క నామినేషన్ దాఖలు కాగా, నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా మంథని ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి తూము రవీందర్, అసోసియేట్ అధ్యక్షురాలిగా కే అలివేని, ఉపాధ్యక్షులుగా కుమార్, సాజిద్ అలీ, అంజలి, కార్యదర్శిగా బ్రహ్మేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా శ్రీనివాస్, మధు , అనూష, కోశాధికారిగా కరుణాకర్, వివిధ విభాగాల కార్యదర్శులుగా సురేశ్, శ్రీకాంత్, శంకర్ యాదవ్, రావుల తిరుమల్, మధుబాబు, సభ్యులుగా గంగా ప్రణవ్, సతీష్, రాఘవేంద్ర చారి, సింధు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. వరుసగా రెండో సారి అధ్యక్షుడిగా ఎన్నికైన రవీందర్‌ను అభినందించి, కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగుల సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షుడు శ్యామ్, వివిధ జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, విష్ణు, రమేశ్, సమర్ సేన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED PLOTS
★Plots Required: WANTED PLOTS & ACRE'S OF LANDS: SHAMEERPET, VIDHARBA ALIYABAD, INDUS PARK, CELEBRITY HOMES MY SPACE, GAYATRI LAYOUT THUMKUNTA, ORIJITHA LAYOUT, SILENT WORLD, S.N.R. LAYOUT, THIMMAIAPALLY, BOLLARAM AND NEAR BY CONTACT: 9949922669
NTK-335008

WANTED
jobs Apply Now!
★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

WANTED
★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 8008289703.
KNR-NT-98842

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

టీబీజీకేఎస్ పిట్ కమిటీ పరిచయ కార్యక్రమం

మేనేజర్‌కు జాబితాను అందజేస్తున్న టీబీజీకేఎస్ నేత వడ్డెపల్లి శంకర్

గోదావరిఖని, అక్టోబర్ 26: తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం జీడీకే 2, 2ఏ ఇంక్లైన్ పిట్ కమిటీని అధికారులకు శనివారం పరిచయం చేశారు. గని మేనేజర్ మహమ్మద్ అలీకి టీబీజీకేఎస్ ఆర్జీ-1 ఉపాధ్యక్షుడు వడ్డెపల్లి శంకర్ కమిటీ జాబితాను అందజేశారు. ఇక్కడ టీబీజీకేఎస్ జాయింట్ సెక్రటరీ చెల్పూరి సతీశ్, బ్రాంచ్ కమిటీ దూట శేషగిరి, మీస రాజు, తొగరి మండల కళాధర్‌రెడ్డి, నరేశ్, పర్లపల్లి అభిషేక్, పిట్ సెక్రటరీలు ఉప్పులేటి తిరుపతి, దిడ్డి లక్ష్మీనారాయణ, గడ్డి శ్రీనివాస్, పెద్దపల్లి వెంకటేశ్, కోశాధికారులు జాడి వేణుగోపాల్,మిట్టపల్లి మహేశ్, సభ్యులు పాల్గొన్నారు.

ఆర్జీ-2 లో క్వార్టర్ల కౌన్సిలింగ్

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 26 : సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలో శనివారం క్వార్టర్ల కౌన్సిలింగ్ నిర్వహించారు. ఏరియా ఎస్‌వోటు జీఎం సంతోష్ కుమార్ అధ్యక్షతన సీఈఆర్ క్లబ్‌లో డివిజన్‌లో పని చేస్తున్న ఉద్యోగులతోపాటు జీడీకే 11గని, ఓసీపీ-1 ఉద్యోగులు హాజరయ్యారు. 490 క్వార్టర్లకు గాను, 276 మంది దరఖాస్తు చేసుకున్నారు. 155 హాజరు కాగా, 127మంది ఉద్యోగులు క్వార్టర్లు తీసుకున్నారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం ప్రతినిధి శ్యామ్‌సన్, డీజీఎం(ప) అనిల్ కుమార్, సివిల్ ఈఈ ప్రతాపగిరి రాజు, డీవైపీఎం వేణుగోపాల్ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్ తో వరి పంట దగ్ధం

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్26: కిష్టంపేటలో షార్ట్ సర్క్యూట్‌తో శనివారం వరి పంట దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన మాదాసి మహేందర్, నరేశ్‌కు చెందిన వరిపంట ప్రమాదవశాత్తు పొలంలో ఉన్న విద్యుత్ వైర్ల నుంచి మంటలు చెలరేగి పొలం కాలిపోయిందని తెలిపారు. కోతకు వచ్చిన వరి పంట కాలిబూడిదైందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత రైతులను ప్రభుత్వం పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

కనగర్తిలో పోలీసుల పల్లె నిద్ర

ఓదెల, అక్టోబర్ 26: పొత్కపల్లి పోలీసుల ఆధ్వర్యంలో కనగర్తిలో శుక్రవారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఎస్ఐ అశోక్‌రెడ్డి గ్రామస్తులతో సమావేశమయ్యారు. సైబర్ నేరాలు, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించారు.

ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షుడి రాజీనామా

పెద్దపల్లి టౌన్, అక్టోబర్26: ఐఎన్టీయూసీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పెర్క రాజమల్లు తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు శనివారం యూనియన్ జిల్లా అధ్యక్షుడికి శనివారం లేఖ పంపించారు. తన వ్యక్తిగత కారణాలు, కుటుంబ సమస్యల కారణంగా పదవికి న్యాయం చేయలేకపోతున్నందున రాజీనామా చేస్తున్నట్లు వివరించారు.

నూనె గింజల పంటలతో లాభాలు

ఓదెల, అక్టోబర్ 26: రైతులు నూనె గింజల పంటలను సాగు చేస్తే లాభాలను పొందవచ్చని ఏవో భాస్కర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం సబ్సిడీపై పొద్దు తిరుగుడు విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈవో సంధ్య, రైతులు పాల్గొన్నారు.

ఖని టూటౌన్ ఎస్ఐ సస్పెన్షన్

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 26 : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని-2 టౌన్ ఎస్సైగా సోనియాపై సస్పెన్షన్ వేటు పడింది. గతంలో కాగజ్‌నగర్ రూరల్ ఠాణాలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఇటీవల గోదావరిఖని రెండో ఠాణాకు బదిలీపై వచ్చారు. విచారణ చేపట్టి సస్పెండ్ చేస్తున్నట్లు మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

రామగుండంలో కమ్యూనిటీ కాంటాక్ట్

జ్యోతినగర్(రామగుండం), అక్టోబర్ 26: రామగుండం సర్కిల్ సీఐ టీ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో వారసంత ఏరియాలో శనివారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను గుర్తించారు. అనంతరం స్థానికులకు నేరాలు జరుగుతున్న తీరుపై అవగాహన కల్పించి, జాగ్రత్తలు వివరించారు. ఇక్కడ ఎస్ఐలు జీ సంధ్యారాణి, బీ వెంకటస్వామి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఏసీబీ విచారణ చేపట్టాలి

పెద్దపల్లి టౌన్, అక్టోబర్26: గొర్రె పంపిణీ జరిగిన అవినీతిపైన రాష్ట్ర ప్రభుత్వం వేసిన ఏసీబీ విచారణ మధ్యలో ఆగిపోయిందని , తిరిగి విచారణ చేపట్టాలని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతియాదవ్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మాట్లాడారు. గొర్రెల పంపిణీలో అవినీతి చోటు చేసుకుందని వచ్చిన ఫిర్యాదులపై సీఎం విచారణకు ఆదేశించారని, నేటికీ విచారణ ప్రారంభం కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏసీబీ విచారణను తిరిగి ప్రారంభించాలని, తప్పు చేసిన అధికారులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సలేంద్ర రాములుయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మయ్య యాదవ్, నాయకులు దాడి చంద్రమౌళి యాదవ్, వేల్పుల కుమార్‌యాదవ్, పర్శ సమ్మయ్య యాదవ్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను సమూలంగా నిర్మూలిద్దాం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డీ హేమంత్‌కుమార్

మాట్లాడుతున్న జడ్జి డాక్టర్ హేమంత్ కుమార్

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 26 : గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను సమూలంగా నిర్మూలించేందుకు యువత తమవంతుగా బాధ్యత తీసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి. హేమంత్‌కుమార్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ట్రినిటి జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు జడ్జీ డాక్టర్ హేమంత్‌కుమార్ హాజరయ్యారు. చట్టాలు, డ్రగ్స్ నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ప్రతి ఒక్కరూ నిర్దిష్టమైన ప్రణాళిక ఏర్పరుచుకోవాలని సూచించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, స్మార్ట్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు, జూనియర్ సివిల్ జడ్జి ఎన్ మంజుల, ప్రభుత్వ న్యాయవాది డీవీఎస్ మూర్తి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు ఎన్ శ్రీనివాస్, పీ శంకర్, కే సంకీర్తన, లోక్ అదాలత్ సభ్యుడు హన్మాన్ సింగ్, ప్రిన్సిపాల్ ఓదెలు యాదవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

డీపీవోను కలిసిన ఉద్యోగులు

సుల్తానాబాద్ రూరల్ అక్టోబర్ 26: జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వీరబుచ్చయ్యను శనివారం గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జొన్నకోటి వెంకటేశ్, నాయకులు మూలసాల కొమురయ్య ,కేశనపల్లి సత్తన్న, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు ఆసరి రమేశ్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శి గసికంటి శ్రీనివాస్, మండలంలోని కారోబార్లు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ ఓటరు నమోదు

ధర్మారం,అక్టోబర్26: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఓటరు నమోదు కార్యక్రమాన్ని సంఘం మండలాధ్యక్షుడు జాడి శ్రీనివాస్ నిర్వహించారు. పలు పాఠశాలలను సందర్శించి హెచ్ఎంలు, ఉపాధ్యాయులకు ఓటు హక్కు నమోదు ఫారాలు అందజేశారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థిగా వంగ మహేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షుడు దేవి రమేశ్, జిల్లా నాయకులు కోట శశిధర్, ముద్దసాని సతీశ్, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాయిబాబా సంస్మరణ సభకు తరలిరావాలి

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 26: ప్రొఫెసర్ సాయిబాబా సంస్మరణ సభకు అభిమానులు, ప్రజాస్వామ్య వాదులు తరలిరావాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, ప్రజాఫ్రంట్ జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య కోరారు పట్టణంలోని అమరుల స్థూపం వద్ద సంస్మరణ సభ కర పత్రాలు, వాల్ పోస్టర్లు శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దళితులు, పీడిత ప్రజల పక్షాన, ఆదివాసీలపైన జరుగుతున్న దాడులపై కేంద్రానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాడారని గుర్తు చేసుకున్నారు. ఈనెల 27న కరీంనగర్‌లోని ప్రెస్‌భవన్‌లో సంస్మరణ సభ ఉంటుందని వివరించారు. ఇక్కడ పౌర హక్కుల సంఘం నాయకులు శ్రీపతి సత్తయ్య, నారా వినోద్, బండా రి రాజలింగు, బాలసాని రాజయ్య, గాండ్ల మల్లేశం, పోగుల శేఖర్, పులిపాక రవీందర్, రాజు, రవీందర్, సుధాకర్, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

28న ప్రజావేదిక

ధర్మారం,అక్టోబర్26: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈనెల 28న ఉదయం 10 గంటలకు 14వ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో 2023 ఏప్రిల్1 నుంచి 2024 మార్చి31 వరకు జరిగిన అభివృద్ధి పనులపై మండల స్థాయిలో చర్చించడానికి ప్రజా వేదిక నిర్వహిస్తున్నామని వివరించారు.

కళాశాలల్లో ఫ్రెషర్స్ డే సందడి

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 26 : పెద్దపల్లి ట్రినిటి ఇంజినీరింగ్ కళాశాలలో డిప్లొమా విద్యార్థులు ఆహుజా 2కె24 పేరిట శనివారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేషన్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్ర మాలతో ఆకట్టుకున్నారు. ఇటీవల నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సురేశ్, రాజిరెడ్డి, నటరాజన్, ప్రభాకర్, స్వాతి, వంశీకృష్ణ, రాజు, శ్రీనివాస్, శివకుమార్, అశోక్, రాజేందర్, మధుశేఖర్, సంతోష్, శివకుమార్, చొప్పరి వంశీ, విద్యార్థులు పాల్గొన్నారు.

రామగుండం జూనియర్ కళాశాలలో..

జ్యోతినగర్(రామగుండం), అక్టోబర్ 26: రామగుండంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్, జూనియర్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. కార్యక్రమంలో గోదావరిఖని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవయ్య, రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ మోహన్, లైబ్రేరియన్ శంకరయ్య,అధ్యాపకులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రశంసాపత్రం అందజేస్తున్న సీపీ శ్రీనివాస్

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 26: రక్తదానం ఆపదలో ప్రాణదానంతో సమానమని రా మగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. పోలీస్ అమరుల వారోత్సవాల సందర్భంగా గోదావరిఖని సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ సహకారంతో వన్‌టౌన్‌లో శనివారం ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని సీపీ ప్రారంభించారు. శిబిరంలో పోలీసులతో పాటు స్థానిక యువకులు 200మంది రక్తదానం చేశారు. రక్తదాతలకు సీపీ శ్రీనివాస్ ప్రశంసా పత్రా లు అందజేశారు. ఇక్కడ గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, సీఐలు ఇంద్రసేనారెడ్డి, ప్రసాద్‌రావు, ప్రవీణ్‌కుమార్, రాజు, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు ఉన్నారు.